ఘనంగా సోనియా గాంధీ జన్మదినం

హుజూర్‌నగర్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో యూపీఏ చైర్‌పర్సన్‌గా సోనియా గాంధీ కీలక పాత్ర పోషించారని పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు అన్నారు. శనివారం పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జున్, సాముల శివారెడ్డి, దొంతగాని శ్రీనివాస్, గూడెపు శ్రీనివాస్, డీవీ, శివరాం యాదవ్, అజీజ్ పాషా, ఎస్.సుబ్బరాజు, జె.మల్లయ్య, కె.మహేష్, శ్రవణ్ కుమార్, వీరారెడ్డి, రాజా, విజయ్, సైదులు, రవి, యోహాన్‌తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం..

కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు షేక్ సైదా, వల్లపుదాసు కృష్ణ ఆధ్వర్యంలో సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు ఎల్లమ్మ వెంకటేశ్వర్లు, బాబురావు, సైదులు, మీరా పాషా, అర్జున్, రసూల్, రఫీ, రసూల్ పాషా సైదులు, అంజి, శేషు, శివ, తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్, పార్టీ మండల నాయకులు చింతకాయల నాగరాజు, పనస విజయ్‌కుమార్, మండవ శ్రీనివాస్‌గౌడ్, సంగిశెట్టి సుధాకర్, మీసేవశర్మ, పూర్ణచందర్‌రావు, సతీష్, బాబా, కిరణ్, రాము, లక్ష్మయ్య పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొడారు బాబు, పార్టీ జిల్లా, మండల నాయకులు యడవెల్లి పుల్లారావు, కొల్లు నాగయ్య, సోందుమియా, అలసకాని వెంకటయ్య, కొడారు గురవయ్య, వీరారెడ్డి, సైదిరెడ్డి, రమేష్, నర్సిరెడ్డి, నరేష్, నరసింహారావు, నాగేశ్వరరావు, చిరంజీవి పాల్గొన్నారు.

సోనియా గాంధీకి రుణపడి ఉంటాం

కోదాడ : తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి ఈ రాష్ట్ర ప్రజలందరం ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం కోదాడలోని రంగా థియేటర్ సెంటర్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంటవేటి రామారావు, పారా సీతయ్య, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, కొల్లా కోటిరెడ్డి, షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, బషీర్, చింతలపాటి శ్రీనివాస్, పాశం శ్రీనివాస్, నిరంజన్‌రెడ్డి, తెప్పని శ్రీను, కాంపాటి శ్రీనివాస్, కుడుముల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి, గుర్రం నీలిమా గాంధీ, ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, నాయకులు భిక్షపతి, కళింగరెడ్డి, పురుషోత్తం, వెంకటరెడ్డి, శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

సోనియా గాంధీ మేలు మరువలేనిది

పాలకవీడు : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి నేటి వరకు ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ రాష్ట్రానికి చేసిన మేలు మరువలేనిదని ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరం కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎస్వీ సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జితేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగిరెడ్డి, ఎంపీటీసీ ఉపేందర్, భాస్కర్‌రెడ్డి, నర్సింహారావు, శేషురెడ్డి, శ్రీకాంత్, నర్సింహ, సందీప్, సైదానాయక్, సైదులు, సుబ్బుగౌడ్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లింగగిరిలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ నిజాముద్దీన్, ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి, కాంగ్రెష్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చలమళ్ల రాఘవయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంతో పాటు పొనుగోడు, రాయినిగూడెం, గానుగబండలో శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ భారతదేశానికి గాంధీ కుటుంబం చేసిన సేవలను ఎప్పటికీ మరవలేమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కటికం ఆషారమేష్, గుండు రామాంజీగౌడ్, బండా నర్సిరెడ్డి, పెండెం ముత్యాలు, కానుగు హుస్సేన్, గుండు సాంబయ్య, గుర్వమ్మ, దేవదానం, వెంకటేశ్వర్లు, రాంబాబు, పరమేష్, నాగేంద్రబాబు, వెంకటరెడ్డి, అంజిరెడ్డి, సైదులు, అఖిల్, లక్ష్మారెడ్డి, కాశయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని కానుకమాత చర్చి ఆవరణలో శనివారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డి, కర్నె రమణావెంకటేశ్వర్లు, గాదె లూర్దుమారెడ్డి, ఏసుమల్ల రాములు, దైద రాయలు, ప్రభుదాసు, చంద్రయ్య, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్లలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగయ్య, నాయకులు రాచకొండ అజయ్, కృష్ణమూర్తి, కొణతం రాంరెడ్డి, కోటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, పాండునాయక్, సైదానాయక్, శ్రీనివాస్, ఖలీం, జాఫర్, జానిమియా, సాయికుమార్, శ్రీను, రజాక్, జానయ్య, రాజు, కృష్ణ, ప్రతాప్, జనార్దన్‌రెడ్డి, రంగారెడ్డి ఉన్నారు.

మోతె : మండలంలోని సిరికొండలో శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదే విధంగా సిరికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నడిగూడెం : మండలంలోని రామాపురం, శ్రీరంగాపురం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, నాయకులు మారిశెట్టి నర్సింహారావు, అల్లు ప్రసాద్, ఎల్.వీరబాబు, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించి సోనియాకు గిఫ్ట్ ఇచ్చాం

అనంతగిరి : రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి రిటన్ గిఫ్ట్ ఇచ్చామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుకుల గోపాల్‌రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, బుర్ర పుల్లారెడ్డి, ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరావు, క్రిష్ణయ్య, నర్సింహరెడ్డి, నాగేందర్‌రెడ్డి, బాబురావు, జ్ఞానేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ నాగుల్ మీర, పరుషురామ్, రామకోటయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


కోదాడలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


చిలుకూరు : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


నడిగూడెంలో..


పాలకవీడులో..


మునగాలలో..


నేరేడుచర్లలో..


గరిడేపల్లిలో..


మోతె : సోనియాగాంధీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


అనంతగిరిలో..

క్లుప్తంగా

విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి


సెమినార్‌లో వ్యక్తిత్వ వికాస నిపుణుడు అభిషేక్ సన్నధి, విద్యార్థులు

చిలుకూరు : మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు అభిషేక్ సన్నధి సూచించారు. శనివారం మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి భావి భారత ఇంజనీర్లుగా తయారు కావాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి, వైస్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

అమరవరం లిఫ్ట్ పైప్‌లైన్ లీకుల గుర్తింపు


అమరవరం లిఫ్ట్ పైప్‌లైన్ లీకులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ రూరల్ : నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అమరవరం ఎత్తిపోతల పథకంలో ఉన్న లీకులను శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిఫ్ట్ పైపులకు ఆరు చోట్ల లీకులు ఉన్నట్లు గుర్తించామన్నారు. అధికారులు వాటికి మరమ్మతులు చేయించి పొలాలకు నీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్నాటి వీరనాగిరెడ్డి, సింగతల వెంకటరెడ్డి, బాలా నాయక్‌లతో పాటు గిరి, వెంకటరెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లచ్యానాయక్ సేవలు మరువలేనివి


లచ్యానాయక్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అనంతగిరి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ధారావత్ లచ్యానాయక్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని బొజ్జగూడెంతండాకు చెందిన లచ్యానాయక్ (88) గతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. శనివారం గ్రామంలో ఆయన మృతదేహానికి శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లచ్యానాయక్ పలుమార్లు వార్డు సభ్యుడిగా, మార్కెట్ కమిటీ సభ్యుడిగా, గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట సర్పంచ్ బాణోతు వెంకటేశ్వర్లు, గునుకుల గోపాల్‌రెడ్డి, ఎంపీపీ చుందూరి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ధారావత్ రామ, బుర్ర పుల్లారెడ్డి, కృష్ణానాయక్, వెంకట్రాం, సైదులు, సుక్యానాయక్, హరిప్రసాద్, కాంతారావు, బలరాం తదితరులు ఉన్నారు.

కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు


ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలుపుతున్న బుర్ర నర్సింహారెడ్డి, తదితరులు

అనంతగిరి : కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన నలమాద పద్మావతిరెడ్డిని గోండ్రియాల పీఏసీఎస్ మాజీ చైర్మన్ బుర్ర నర్సింహారెడ్డి శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పద్మావతిరెడ్డి గెలవడంతో కోదాడ నియోజవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ బుర్ర సుధారాణిపుల్లారెడ్డి, ఎంపీపీ చుందూరి వెంకటేశ్వరరావు, గునుకుల గోపాల్‌రెడ్డి, గునుకుల స్వరూపరెడ్డి, శెట్టి కుటుంబారావు, కిరణ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఇరుముడి మహోత్సవం

మునగాల : మండల కేంద్రంలోని రామాలయంలో అయ్యప్ప మాలాధారుల ఇరుముడి మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. మాలధారులకు శ్రీహరిహరసుత అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి ఇరుముడులు కట్టారు. అనంతరం మాలధారులు ఇరుముడ్లు ధరించి శబరిమలకు బయలుదేరి వెళ్లారు.

ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయడం హర్షణీయం

గరిడేపల్లి : రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయడం హర్షణీయమని మండలంలోని పలువురు తెలంగాణ ఉద్యమకారులు అన్నారు. శనివారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు మచ్చ హుస్సేన్, మేకపోతుల నర్సయ్యగౌడ్, పెండెం ధనయ్యగౌడ్, రావుల సాయిగోపి, బచ్చలకూరి నాగరాజు, మచ్చ హుస్సేన్, పిడమర్తి అంజిరామ్, సైదులు, వీరస్వామి, అంజయ్య, హుస్సేన్ పాల్గొన్నారు.

తపాలా బీమాను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రూ.399లకు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కరివిరాల బ్రాంచ్ పోస్టు మాస్టర్ షేక్.కౌసర్ కోరారు. శనివారం మండలంలోని చెన్నకేశ్వాపురంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ బీమాకు 18 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. పోస్ట్‌మ్యాన్ వీరబాబు, సీఎస్సీ కోఆర్డినేటర్ మేకల నాగరాజు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కు శాఖల కేటాయింపుపై హర్షం


కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల కేటాయింపు పట్ల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని ఇందిరా సెంటర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అజీజ్ పాషా, శివరాం యాదవ్, కస్తాల శ్రవణ్, సుబ్బరాజు, అబ్దుల్ మజీద్, రామరాజు, సైదులు, రాములు, జైలు, గోవిందరావు, జాన్ సైదా, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల క్షేత్రానికి రేవంత్‌రెడ్డి అభిమాని పాదయాత్ర

- సన్మానించిన కాంగ్రెస్ నాయకులు


ఆర్టీసీ డ్రైవర్ లింగయ్యను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నేరేడుచర్ల : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలనే తన కోరిక నేరవేరడంతో ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వెంకటాయిపాలెం గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ వీర లింగయ్యయాదవ్ శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరారు. శనివారం ఈ పాదయాత్ర నేరేడుచర్ల మండల కేంద్రానికి చేరుకోవడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యాలయంలో లింగయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు. లింగయ్య మాట్లాడుతూ తాను ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేస్తున్నప్పటికీ మొదటి నుంచి రేవంత్‌రెడ్డి అభిమానినని పేర్కొన్నారు. కౌన్సిలర్ నాగయ్య, నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, రాచకొండ అజయ్, నాగరాజు, కోటేశ్వర్‌రావు, శ్రీనివాస్, వెంకన్న, పల్లయ్య ఉన్నారు.

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు

కోదాడఅర్బన్ : మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యానారాయణ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద శనివారం కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని కోదాడ డీఎం దేవులపల్లి శ్రీహర్షతో కలిసి ఆయన ప్రారంభించారు. కోదాడ నుంచి ఖమ్మం వెళ్లే పల్లె వెలుగు బస్సులో మహిళలకు జీరో టికెట్లు అందజేశారు. డిపో మేనేజర్ దేవులపల్లి శ్రీహర్ష మాట్లాడుతూ మహిళా ప్రయాణికుల రద్దీని బట్టి ఆయా రూట్లలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలతో పాటు వారి సంబందీకులైన పురుషులు కూడా వారితో ప్రయాణం చేసే అవకాశం ఉన్నందున ఆర్టీసీకి ఆదాయం వస్తుందని ఆశిస్తున్నామన్నారు. ప్రారంభోత్సవంలో భాగంగా పూలతో అలంకరించిన ప్రత్యేక బస్సును కోదాడ నుంచి ఖమ్మంకు నడిపారు. ఈ బస్సును పీసీసీ డెలిగేట్ సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బషీర్, రామినేని శ్రీనివాసరావు, బాగ్దాద్, మహిళా నాయకురాలు సామినేని ప్రమీల మహిళలు పాల్గొన్నారు.


కోదాడ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీఓ, డీఎం

ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం హర్షణీయం

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించడం హర్షణీయమని కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు సప్పిడి సావిత్రి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో పల్లె వెలుగు బస్సు వద్ద కేక్ కట్ చేసి మహిళలకు ఉచిత బస్ ప్రయాణంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు గడ్డం వెంకటమ్మ, మోదాల శ్రీలత, గడ్డం త్రివేణి, నాగలక్ష్మి, నాగరత్నం, అనిత, అంజయ్య, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ మహిళా నాయకులు

గరిడేపల్లి : మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాకాల పరమేష్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని అధికారులు శనివారం ప్రారంభించారు. సూర్యాపేట– ఖమ్మం రహదారిలో నడిచే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించారు.

పేద మహిళలకు ఉపయుక్తం



మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం హర్షణీయం. పేద మహిళలకు ఎంతో ఉపయుక్తం. ఆర్థిక స్థోమత లేక ఎటూ వెళ్లలేని మాకు ఉచిత ప్రయాణంతో బంధువుల ఇళ్లకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లే అవకాశం లభించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వారంలోపే నెరవేర్చడం సంతోషకరం.

– గంపూరు కృష్ణలక్ష్మి, మహబూబాబాద్, ప్రయాణికురాలు

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పిందే చేసింది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఈ ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడుతుంది. బాలబాలికలు సురక్షితంగా ఆర్టీసీ ద్వారా తమ కళాశాలలకు, ఉద్యోగాలకు వెళ్లి వచ్చే అవకాశం లభించింది. మహిళల కోసం ప్రత్యేక ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– రౌతుపాటు తిరుమలమ్మ, ఆచార్యులగూడెం, ప్రయాణికురాలు

అయ్యప్ప స్వాములకు అన్నదానం

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో పట్టణానికి చెందిన చీదెళ్ల కృష్ణమూర్తి, వెంకటసుబ్బరత్నమ్మల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు శనివారం అన్నదానం చేశారు. దాతలను ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి శాలుశాలతో సత్కరించారు. కార్యక్రమంలో గురుస్వామి రామనాథం, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో శనివారం అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. అన్నదానానికి నారాయణగూడెం గ్రామానికి చెందిన సారెడ్డి రామకృష్ణారెడ్డి – పద్మ దంపతులు సహకరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు తంగెళ్ల సాంబ, బొబ్బిలి సంజీవరెడ్డి, కొమ్ము ఈదారావు, గాయం శ్రీనివాసరెడ్డి, అక్కినేపల్లి శ్రీనివాస్, జల్లా రాంబాబు, జెల్లా పెద్ద వీరస్వామి పాల్గొన్నారు.